# దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార మండలి(SAARC)

సార్క్‌ను మొదట ప్రతిపాదించింది బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియాహుర్ రెహ్మాన్. ఆర్థికంగా సాంఘికంగా, సాంస్కృతిక రంగాల్లో కలిసి కట్టుగా అభివృద్ధి సాధించడానికి దక్షిణాసియాలో ఒక స్వతంత్ర సంస్థ ఉండాలని సూచించారు. వ్యవసాయం, ఎనర్జీ, పర్యావరణం, ఆర్థికంగా, పేదరిక నిర్మూలన, ప్రజల మధ్య సత్సంబంధాలు, పర్యాటక రంగాలు, టెక్నాలజీ, కమ్యూనికేషన్ వంటి దాదాపు 16 విభాగాల్లో పరస్పర సహకారం అందించుకోవడానికి భారత్, శ్రీలంక, నేపాల్, భూటాన్, మాల్దీవులు, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు 1985 డిసెంబర్ 8న సార్క్‌ను ఏర్పరుచుకొన్నాయి. దీని ప్రధాన కార్యాలయం నేపాల్‌లో ఉంది.

దక్షిణాసియ దేశాల ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచడం, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల్లో అభివృద్ధి సాధించడ ద్వారా ప్రజలు పూర్తిస్థాయిలో జీవన ప్రమాణం కలిగి ఉండటం కోసం సార్క్ కృషి చేస్తుంది.

**సార్క్ గురించి కొన్ని ముఖ్యాంశాలు:**

1. సభ్యదేశాల మధ్య పరస్పర అవగాహనతో సమస్యలు పరిష్కరించుకోవడం, సంబంధాలు బలోపేతం చేయడం కోసం కృషి చేస్తుంది.

2. సభ్యదేశాల అధ్యక్షులు సంవత్సరానికి ఒకసారి, విదేశాంగ మంత్రులు ఏడాదికి రెండుసార్లు సమావేశమై సమస్యలు, సాధిచాల్సిన విజయాలు, ప్రణాళికలు, పరస్పర సహకారం గురించి చర్చిస్తారు.

3. 2005 లో ఆఫ్ఘనిస్తాన్ సభ్యత్వం తీసుకోడంతో సభ్యదేశాల సంఖ్య 8కి చేరింది. త్వరలోనే తొమ్మిదో దేశంగా మయన్మార్ సభ్యత్వం తీసుకోనుంది.

4. 1985లో తొలి సార్క్ సమావేశాన్ని బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో నిర్వహించారు.

5. మనదేశంలో ఇంతవరకు మూడు సార్లు సార్క్ సమావేశాలు నిర్వహించారు. 1986లో బెంగుళూరు, 1995లో న్యూఢిల్లీ, 2007లో న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ సమావేశాలకు వరుసగా రాజీవ్ గాంధీ, పి.వి. నరసింహారావు, మన్మహన్ సింగ్ అధ్యక్షత వహించారు.

6. 2011 సార్క్ సమావేశాన్ని వదువల్లోని అద్దూ పట్టణంలో నవంబర్ 10, 11 తేదీల్లో నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పేదరికం, కాలుష్యం, ఉగ్రవాదం నిర్మూలించడం. 2013లో 18వ సమావేశాన్ని నేపాల్‌లోని ఖాట్మండులో నిర్వహిస్తారు.

7. ఇంతవరకు అబ్జర్వర్ దేశాలుగా ఆస్ట్రేలియా, చైనా, జపాన్, ఇరాన్, మారిషస్, మయన్మార్, సౌత్ కొరియా, అమెరికా, యూరోపియన్ యూనియన్ పాల్గొన్నాయి.

8. 1991-2000 మధ్య కాలాన్ని బాలికల హక్కు దశాబ్దంగా ప్రకటించారు.

9. 2011-2021 కాలాన్ని పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి దశాబ్దంగా పేర్కొన్నారు.

10. 2010 సంవత్సరానికి సార్క్ సాహిత్య అవార్డు పాకిస్థాన్ రచయిత మహ్మద్ హమీద్‌కు దక్కింది.

11. 2010కి సార్క్ యూత్ అవార్డు శ్రీలంకకు చెందిన అనోక ప్రిమ్‌రోజ్ కు దక్కింది. పర్యావరణ పరిరక్షణకు చేసిన కృషికి అనోకాకు ఈ అవార్డు దక్కింది.

## సార్క్ అధ్యక్షులు

| సంవత్సరం | అధ్యక్షుడు | ఆతిథ్యనగరం |
|---|---|---|
| 1. 1985 | అతావుర్ రహ్మాన్ ఖాన్ | ఢాకా, బంగ్లాదేశ్ |
| 2. 1986 | రాజీవ్ గాంధీ | బెంగళూరు, భారత్ |
| 3. 1987 | మారిచ్ మాన్‌సింగ్ శ్రేష్ఠ | ఖాట్మండు, నేపాల్ |
| 4. 1988 | బెనజీర్ భుట్టో | ఇస్లామాబాద్, పాకిస్తాన్ |
| 5. 1990 | మోమున్ అబ్దుల్ గయూమ్ | మాలె, మాల్దీవులు |
| 6. 1991 | దిన్‌గిరి బండావిజతుంగే | కొలంబో, శ్రీలంక |
| 7. 1993 | కలేదా జియా | ఢాకా, బంగ్లాదేశ్ |
| 8. 1995 | పి.వి. నరసింహరావు | న్యూఢిల్లీ, భారత్ |
| 9. 1997 | మోమున్ అబ్దుల్ గయూమ్ | మాలె, మాల్దీవులు |
| 10. 1998 | సిరిమావో బండారునాయకే | కొలంబో, శ్రీలంక |
| 11. 2002 | షేర్ బహదూర్ దేబా | ఖాట్మండు, నేపాల్ |
| 12. 2004 | జఫారుల్లా ఖాన్ జమాలి | ఇస్లామాబాద్, పాకిస్తాన్ |
| 13. 2005 | కలేదా జియా | ఢాకా, బంగ్లాదేశ్ |
| 14. 2007 | మన్మోహన్ సింగ్ | న్యూఢిల్లీ, భారత్ |
| 15. 2008 | రత్నసిరి విక్రమాన్యక్ | కొలంబో, శ్రీలంక |
| 16. 2010 | జిగ్మే థిన్లే | థింపూ, భూటాన్ |
| 17. 2011 | మొహమ్మద్ నాసీద్ | అద్దూ, మాల్దీవులు |
| 18. 2013 | బాబూరామ్ భట్టారాయ్ | ఖాట్మండు, నేపాల్(జరగవలసి ఉంది.) |

SAKSHI

## సార్క్ ప్రధాన కార్యదర్శులు

| కాలం | కార్యదర్శి పేరు |
|---|---|
| 1987-89 | అబుల్ హసన్ |
| 1989-91 | కిశోర్ కాంత్ భార్గవ |
| 1992-93 | ఇబ్రహీం హుసేన్ జాకీ |
| 1994-95 | యాదవ్‌కాంత్ సిల్వాల్ |
| 1996-98 | నయీమ్ హసన్ |
| 1999-02 | నిహాల్ రోడ్రిగో |
| 2002-05 | ఎమ్.ఎ. రహీమ్ |
| 2005-08 | చెంక్యాబ్ దోర్జి |
| 2008-11 | శీల్‌కాంత్ శర్మ |
| 2011-12 | ఫాతిమా దియానా సయీద్ |
| 2012 | అహ్మద్ సలీమ్ |

## సార్క్ ప్రస్తుత చైర్మన్ - మొహమ్మద్ వాషీద్ హసన్ మానిక్

## సంఖ్యల్లో సార్క్ దేశాలు

### మొత్తం ప్రాంతం / మొత్తం భూమి ఉన్న ప్రాంతం

| దేశం | కి.మీ. |
|---|---|
| భారతదేశం | 38,87,590(64%) / 29,73,190(90.43%) |
| పాకిస్థాన్ | 803,940(15.65%) / 77,8,720(96.86%) |
| ఆఫ్ఘనిస్థాన్ | 64,7,500(12.60%) / 64,7,500(100%) |
| బంగ్లాదేశ్ | 14,4000(2.80%) / 13,68,50(97.16%) |
| నేపాల్ | 14,0800(2.74%) / 13,39,10(92.99%) |
| శ్రీలంక | 65,610(1.28%) / 64,740(98.67%) |
| భూటాన్ | 4,7000(0.92%) / 4,7000(100%) |
| మాల్దీవులు | 300(0.006%) / 300(100%) |

SAKSHI

## మొత్తం నీరు ఉన్న ప్రాంతం / వ్యవసాయ ప్రాంతం

| దేశం | కి.మీ. |
| --- | --- |
| భారతదేశం | 31,4000(9.57%) / 54.4% |
| పాకిస్థాన్ | 25,220(3.14%) / 27.87% |
| బంగ్లాదేశ్ | 100,90(7.01%) / 62.11% |
| నేపాల్ | 4000(2.84%) / 21.68% |
| శ్రీలంక | 870(1.33%) / 13.86% |
| ఆఫ్ఘనిస్థాన్ | 0 / 12.13% |
| భూటాన్ | 0 / 0 |
| మల్దీవులు | 0 / 13.33% |

## తీరరేఖ( కి.మీ)

| దేశం | కిలోమీటర్లలో |
| --- | --- |
| భారతదేశం | 7000 |
| శ్రీలంక | 1340 |
| పాకిస్థాన్ | 1046 |
| మల్దీవులు | 644 |
| బంగ్లాదేశ్ | 580( మిగతాదేశాలకు చుట్టూ భూమి మాత్రమే ఉంది) |

## ఎత్తయిన శిఖరాలు

| దేశం | ఎత్తు(మీటర్లలో) |
| --- | --- |
| నేపాల్ | మౌంట్ ఎవరెస్ట్(8850) |
| పాకిస్థాన్ | కె2 (8611) |
| భారతదేశం | కాంచనగంగా (8598) |
| భూటాన్ | కులకాంగ్రి (7553) |
| ఆఫ్ఘనిస్థాన్ | నోషిక్(7485) |
| శ్రీలంక | పిదురుతలగల(2524) |
| బంగ్లాదేశ్ | కియోచరడాంగ్(1230) |
| మాల్దీవులు | అడ్డు అటోల |

## జనాభా / జనాభా వృద్ధి రేటు / జననాల సంఖ్య / మరణాల రేటు(శాతాల్లో)

| దేశం | జనాభా | వృద్ధిరేటు | జననాల సంఖ్య | మరణాల రేటు |
|---|---|---|---|---|
| భారతదేశం | 108,026,43,88 | 1.4% | 22.32% | 8.28% |
| పాకిస్థాన్ | 16,41, 9,946 | 2.03% | 30.42% | 8.45% |
| బంగ్లాదేశ్ | 14,43,19.628 | 2.09% | 30.01% | 8.4% |
| ఆఫ్ఘనిస్థాన్ | 2,99,28,987 | 4.77% | 47.02% | 20.75% |
| నేపాల్ | 2,76,76,547 | 2.2% | 31.45% | 9.47% |
| శ్రీలంక | 2,006,4,776 | 0.79% | 15.63% | 6.49% |
| భూటాన్ | 23,32,291 | 2.11% | 34.03% | 12.94% |
| మాల్దీవులు | 34,9,106 | 2.82% | 35.43% | 7.24% |

SAKSHI